జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 26, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన

## - జిల్లా ఎస్పీ స్నేహా మేహ్రా



వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి): క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, ముఖ్యంగా క్రైస్తవ సోదరీసోదరులకు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ



# ఘనంగా అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని 'అటల్ స్మృతి వర్ష్' సందర్భంగా, ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. దేశానికి అటల్ జీ అందించిన అపూర్వ సేవలు, ఆయన దూరదృష్టిగల నాయకత్వం, సుస్థిర పరిపాలనతో పాటు ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయన నెలకొల్పిన చిరస్థాయి వారసత్వం తరతరాలుగా దేశ ప్రజలకు స్ఫూర్తిగా తీసుకోవాలి ఈ కార్యక్రమానికి త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తదితర నాయకులు పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిజీ జయంతిని పురస్కరించుకొని, అటల్ స్మృతి వర్ష్ సందర్భంగా ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన విగ్రహదాతలకు, కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని 'గుడ్ గవర్నెన్స్ దే'గా జరుపుకుంటున్నాం. సుపరిపాలనకు అటల్ జీవితం నిలువెత్తు నిదర్శనం అని అన్నారు 1980లో భారతీయ జనతా పార్టీ



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## – ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ లెక్చరర్స్ కాలనీ పరిధిలోని హయత్ నగర్ బాప్టిస్ట్ చర్చి యందు జరిగిన క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం జరిగింది. అక్కడికి విచ్చేసిన క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి కేక్ కట్ చేసి, ప్రార్థనలలో పాల్గొన్నారు వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రత్యేకంగా చేయించిన క్రిస్మస్ కానుక లను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల మీదగా వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన బాప్టిస్ట్ చర్చి పెద్దలకు, క్రైస్తవ కుటుంబ సభ్యులకు, హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు, మాజీ కార్పొరేటర్లకు, డివిజన్ అధ్యక్షులకు, మాజీ అధ్యక్షులకు, మహిళా విభాగం అధ్యక్షులకు, నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, మిత్రులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

వివరాలు 7లో..



# అక్రమ డ్రైనేజీ మురుగునీరు కారణంగా హరిజన బస్తీలు ఆగమాగం

వివరాలు8లో..

# సమాధి స్థలాల అభివృద్ధికి ఎంపీ ఎల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తాం: ఎంపీ ఈటల రాజేందర్

## - జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ సమాధి స్థలం అభివృద్ధిపై కమిటీ సభ్యులతో చర్చిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

వివరాలు8లో..



## అయ్యప్పస్వామి మహా పడి పూజలో పాల్గొన్న జంపన ప్రతాప్

### జంపన ప్రతాప్‌ను శాలువాతో సత్కరిస్తున్న గురుస్వాములు





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు న్యూ బోయిన్‌పల్లి అయ్యప్ప సొసైటీ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయం, అలాగే మూడవ వార్డు మడఫోర్ట్ తిరుతుల కాంతమ్మ ఆలయంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాలలో ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డ్స్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి పూజ, నివేదన, పంచామృతాభిషేకం, భజన కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం గురుస్వాములు జంపన ప్రతాప్‌ను శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, కన్నె, కత్తి, గద, గంట, బాణ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## కుల సంఘాలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు కొనసాగించాలి



**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** కుల సంఘాలు ఏవైనా ప్రజా ప్రయోజనాలను సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కొనసాగాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఆయన గురువారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌తో కలిసి తెలంగాణ కమ్మ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ జాతిలో పుట్టిన వారైనా ఆ జాతి మూలపురుషులను ఆదర్శంగా తీసుకుని ఆ జాతికి గౌరవ ప్రతిష్టలు పెంపొందించేలా ఎదగాలన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ కమ్మ సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్రంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఎవరికి ఏ సహాయం అవసరమైన సమాఖ్య ద్వారా అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు బొడ్డు రవి, ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కోశాధికారి, రత్నాకర్, బిక్కసాని నాగేశ్వరరావు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు దుస్తులు పంపిణీ



**కేశంపేట డిసెంబర్ 25 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ నాగిల్ల వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ శాంతి సందేశాన్ని బోధించిన క్రీస్తు మార్గం అందరికీ ఆదర్శమన్నారు ప్రేమ తత్వముతో విశ్వమానవాళికి ప్రజల జీవితాల్లో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు కొత్త దుస్తులు పంపిణీ చేసినట్టుగా తెలిపారు సర్పంచ్ నాగిల్ల వెంకటేష్ కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ మధుసూదన్ గౌడ్, జంగయ్య భాస్కర్ బాలస్వామి యాదయ్య తోపాటు ప్రజలు పాల్గొన్నారు

## ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ జంపన ప్రతాప్

### - బాపూజీనగర్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జంపన ప్రతాప్







**బోయిన్‌పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాపూజీ నగర్ బాప్టిస్ట్ చర్చి, శివాలయం వీధి ఫెయిత్ వన్ చర్చి, అయ్యప్ప సొసైటీ కాలనీలోని పెంతెకొస్తల్ చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక క్రిస్మస్ ప్రార్థన కార్యక్రమాలలో ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డ్స్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు జాన్ విక్టర్, దినకర్, జీవరత్నం, నాగేశ్వర్ రావు, మూర్తి తదితర మత పెద్దలతో కలిసి జంపన ప్రతాప్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్లు జంపన ప్రతాప్‌కు ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. జంపన ప్రతాప్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ, జంపన ప్రతాప్ చొరవతోనే ఈ ప్రార్థన మందిరాలు నిలబడ్డాయని కొనియాడారు. తాము ఎల్లప్పుడూ జంపన ప్రతాప్‌కు మద్దతుగా ఉంటామని, ఆయన ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

## సమాధి స్థలాల అభివృద్ధికి ఎంపీ ఎల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తాం: ఎంపీ ఈటల రాజేందర్

### - జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ సమాధి స్థలం అభివృద్ధిపై కమిటీ సభ్యులతో చర్చిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన ఎంపీ ఈటల రాజేందర్ సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవ రెడ్డితో కలిసి చిన్నతోకట్ట వద్ద ఉన్న జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ సమాధి స్థలం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హిందూ సమాధి స్థలాల అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో చిన్నతోకట్టలోని జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ సమాధి స్థలం, అలాగే ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి అంశాలపై వివరంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ రెండు హిందూ సమాధి స్థలాల అభివృద్ధికి ఎంపీఎల్యాడ్స్ నిధులను మంజూరు చేస్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ రెండు సమాధి స్థలాలు సికింద్రాబాద్ కాంటోన్మెంట్ నియోజకవర్గంలోని సగభాగానికి, న్యూ బోయిన్‌పల్లి సహా పరిసర జిహెచ్ఎంసీ ప్రాంతాలకు సేవలందిస్తున్నాయని తెలిపారు. ఈ నిధుల మంజూరుతో సమాధి స్థలాలలో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడి కాంటోన్మెంట్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.



## అంబేద్కర్ సమాధిని సందర్శించిన జర్నలిస్ట్ కుటుంబం

**తలకొండపల్లి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సమాధిని గురువారం తలకొండపల్లి వార్తా విలేఖరి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ కుటుంబ సభ్యులు సందర్శించారు. మహారాష్ట్రలని ముంబై పట్టణంలో దాదర్ రోడ్డులో గల చైత్య భూమిని (అంబేద్కర్ సమాధి) స్థలాన్ని కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమాధి చేసిన స్థలం వద్ద బౌద్ధమత సాంప్రదాయ ప్రకారం ప్రార్థన నిర్వహించి పూలమాలతో అంబేద్కర్ సమాధికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దరువుల శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ నిర్వహించిన ఉద్యమాలు, ప్రజలతో నిర్వహించిన అనేక పోరాటాలకు సంబంధించిన ప్రదర్శనశాలను తిలకించారు. అంబేద్కర్ చూపిన దారిలో దళిత బహుజనులు నడుచుకోవాలని, రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం కొనసాగించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.



# ప్రపంచానికి ప్రేమ, శాంతి సందేశాన్ని బోధించిన క్రీస్తు మార్గము అందరికీ అనుసరణీయము

## ప్రేమతత్వంతో విశ్వమానవాళి ప్రజల జీవితాలలో వెలుగులు పంచిన కరుణామయుడు యేసుక్రీస్తు

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** లోకరక్షకుడు యేసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని బాలానగర్ లోని చర్చ్ అఫ్ క్రిస్ట్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్ చిన్న రాజు, స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. బేగంపేట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హస్సీ టోచర్ నివాసానికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పరమ పవిత్రమైన యేసు క్రీస్తు ఈ భూమిపై అవతరించిన రోజు క్రిస్మస్ అని, సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి నిస్వార్థంగా సేవ చేయడం, మనకు కీడు చేసిన వారినీ క్షమించే మహోన్నత గుణం ఆయన జీవితం నుండి మనం నేర్చుకోవాల్సిన సత్యాలు అని అన్నారు. యేసు క్రీస్తు ఆశీస్సులు అందరిపైనా ఉంటూ ప్రపంచ శాంతి దూత అయినా జీసస్ విశ్వమానవాళికి శ్రేయస్సుకు కృషిచేస్తారన్నారు. భారతదేశం భిన్న మతాల, కులాల, సమూహమని మన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను గౌరవించడం మానవత్వమని అందరం కలసి మెలసి జీవించాలని ఒకరి కష్ట సుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలని ప్రేమను పంచమని ఏసుక్రీస్తు మానవాళికి బోధించారని బైబిల్ ప్రపంచానికి శాంతి సందేశం అందిస్తుందన్నారు. సర్వమత ఐక్యతతో అందరం కలిసి మెలసి ముందుకు సాగాలని, మతసామరస్యమే మన బలం అన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమన్నారు. అన్ని మతాల ఐక్యత, సామాజిక సౌహార్దాన్నిపెంపొందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజలందరి శ్రేయస్సు, సమాన అభివృద్ధే మా ప్రజా ప్రభుత్వ నిరంతర సంకల్పం అన్నారు. క్రీస్తు చూపిన శాంతి మార్గంలో పయనిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆనందం, ఆరోగ్యం, సుఖశాంతులతో వర్ధిల్లి, ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, బేగంపేట్ రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మాట్టే ప్రసన్న కుమార్, హేమంత్, మహేందర్, శేఖర్ గజానంద్, అరుణ్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బాల, యువ నాయకులు భరత్, జెల్ల శివ, పర్వేజ్, భరత్ వంశీ, చంద్రకళ, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 25తో ప్రముఖులకు సత్కారం



**హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** హైబిజ్ టీవీ నిర్వహించిన 3వ ఎడిషన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-25 గురువారం నగరంలోని ఓ హోటల్ లో ఘనంగా జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, బిజినెస్ లీడర్స్, ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొని, నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించే ఈ వేడుకకు ప్రత్యేకతను చేకూర్చారు. వివిధ రంగాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన 50కి పైగా సంస్థలకు అవార్డులు ప్రదానం చేసి, వారి కృషి, సాధనలను సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. కె. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బిజినెస్ ఎక్సలెన్స్ అనేది లాభాలకే పరిమితం కాదని సమాజానికి ఉపాధి అవకాశాలు కల్పించి, దేశ అభివృద్ధికి తోడ్పడటం నిజమైన ఉన్నత అన్నారు. ఏవీపీఎస్ చక్రవర్తి మాట్లాడుతూ ఈ అవార్డులు పారిశ్రామికవేత్తలకు ప్రేరణనిస్తూ, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించే ధైర్యాన్నిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, ఎండీ డా. నరేంద్ర రామ్ నాంబులా, భారతీ సిమెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి, ఎలెక్ట్-క్రెడై నేషనల్ ప్రెసిడెంట్ గుమ్మి రామ్ రెడ్డి, హై బిజ్ టీవీ ఎండీ ఎం. రాజ్ గోపాల్, హైబిజ్ వన్ ఫౌండర్, ఎండీ డాక్టర్ జె. సంధ్యారాణి, మిస్ యూనివర్స్ తెలంగాణ-25 కాష్వి తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తా

### -రాంపూర్ తాజా సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి డిసెంబరు25 (ప్రజాజ్యోతి):** ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాననీ రాంపూర్ తాజా సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు. గురువారం గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా డోజర్ సహాయంతో గ్రామంలోని సీసీ రోడ్ల వెంబడి మట్టిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా నన్ను ఎన్నుకున్నందుకు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి అంజనేయులు, గ్రామ పెద్దలు జానయ్య, యువకులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు-జర్నలిజం విద్యార్థుల క్షేత్ర పరిశీలన



**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థినీ, విద్యార్థులు క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొని నివేదికలను అధ్యాపకుల ముందు ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా విద్యార్థులు వివిధ గ్రామాలను ఎంచుకున్నారు. ముప్పైకి పైగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల క్షేత్ర పరిశీలనలో భాగంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న జర్నలిజం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎన్నిక, బలపలిచిన పార్టీల మద్దతు, అభ్యర్థుల బలాలు, బలహీనతలు. అభ్యర్థుల గెలుపోటములకు సహకరించిన వివిధ కారణాలు, ఏకగ్రీవమైన విధానం, ప్రచార తీరు, సరళి, ప్రచార సాధనాలు, ప్రలోభాలు హామీలు, ఓటర్ల తీరుతెన్నులతోపాటు వివిధ అంశాలను విద్యార్థులు పరిశీలించారు. అలాగే గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన విద్యార్థులు డిసెంబర్ 24న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, బాచుపల్లి లో క్షేత్ర పరిశీలన ద్వారా తాము నమోదు చేసిన అంశాలను అధ్యాపకులు ముందు ప్రదర్శించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను డాక్టర్ షేక్ హసీనా, ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను డాక్టర్ షేక్ షమీర్ ప్రాక్టికల్స్ ఇంచార్జ్ గోపాల్ పర్యవేక్షించారు. వివిధ గ్రామాల్లో క్షేత్ర ప్రదర్శనకు వెళ్ళిన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా తమ నివేదికలను అధ్యాపకులు తోటి విద్యార్థినీ, విద్యార్థులు మధ్య ప్రదర్శించటం గొప్ప అనుభూతులు పంచిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన అనేక రకాల అనుభూతులను అనుభవాలను, మిగిల్చడంతో పాటు రిపోర్టును తయారు చేయడంలో క్లాస్ రూమ్ లో నేర్చుకున్న, కమ్యూనికేషన్ రిపోర్టింగ్ పాఠాలు విషయసేకరణకు తోడ్పడటంతో పాటు ఎడిటింగ్ పాఠాలు రిపోర్టు తయారు చేయడానికి ఉపయోగపడ్డాయని విద్యార్థినీ, విద్యార్థులు తెలియజేశారు. జర్నలిజం క్లాస్ రూమ్ పాఠాలతో పాటు ఇటువంటి క్షేత్రస్థాయి పరిశీలనలు జర్నలిజం విద్యార్థినీ, విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు నైపుణ్యం కలిగిన రిపోర్టర్లను, ఎడిటర్లను వెలుగులోకి తెస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశాన్ని కలిగించిన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ వెల్దండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ కోట్ల హనుమంతరావు, హెచ్ ఓ డి ఆచార్య డాక్టర్ పద్మప్రియలకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విభాగం విద్యార్థిని, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

## గుండె ఆపరేషన్‌కు చేయూతనందించిన ఉప్పల ట్రస్ట్

**తలకొండపల్లి డిసెంబరు25 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు నిరంతరం ఎల్లప్పుడూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయుతనందిస్తుందని తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి పద్మ నరసింహ ముదిరాజ్, బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ తలకొండపల్లి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అంజనేయులు గౌడ్ యొక్క 11నెలల అబ్బాయి గుండె జబ్బుతో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి అంజనేయులు గౌడ్ యొక్క అబ్బాయికి గుండె ఆపరేషన్ నిమిత్తం తక్షణ సహాయకంగా రూ. 25 వేల చెక్కును తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి పద్మ నరసింహ ముదిరాజ్, బిఆర్ఎస్ తలకొండపల్లి వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిలతో పాటు మరియు బిఆర్ఎస్ నాయకుల ద్వారా గురువారం చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం నిరుపేదలకు అండగా ఉంటుందని కల్వకుర్తి నియోజకవర్గంలో వేలమంది సొంతింటి కల నెరవేర్చి పేద ప్రజల్లో మన్ననలు పొందిందని వారు తెలిపారు. చిన్నారులను సైతం హక్కున



చేర్చుకుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తమదైన శైలిలో సేవలందించి తమ మానవత్వ భావాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, శ్రీను, నరేష్ గౌడ్, వెంకటయ్య, లక్ష్మయ్య, మహేష్, యాదయ్య తదితరులు ఉన్నారు

## క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుంది: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)** 125 - గాజుల రామారం డివిజన్ మహదేవ పురం లోని భారత్ ఫంక్షన్ హాల్ నందు ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాటల్లాడుతూ... క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుందని అన్నారు. యేసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాకబ్, సంఘ సభ్యులు పెంటయ్య, గిరి ప్రసాద్, నర్సింహా, పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, బోయిని మహేష్, అఖిల్, ప్రసాద్, శివ నాయక్, మోసిన్, జునైద్, ఆసిఫ్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతారం సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం

**-అభినందనలు తెలిపిన తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**



**తలకొండపల్లి డిసెంబరు25 (ప్రజాజ్యోతి):** నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి సర్పంచిగా బైరపాక జంగమ్మ బాలస్వామీ,వార్డు సభ్యులు గా బొరిగె కుమార్,బోరిగే మంజుల,భావాని యువరాజు,పిట్టల లక్ష్మీ లక్ష్మయ్యలు విజయం సాధించారు. ఈ సందర్భంగా గురువారం వారిని సిఎల్ శ్రీనివాస్ యాదవ్ నివాస ంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటల్లాడుతూ...నూతనంగా ఎన్నికైన సర్పంచ్,వార్డు సభ్యులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేయాలన్నారు.గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా పని చేయాలని పేర్కొన్నారు.అనంతరం సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌ను నూతన సర్పంచ్ వార్డు సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంతారంనాయకులు తిరుపతయ్య,కావాలి యాదగిరి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.మెట్టు పోలీస్ స్టేషన్ ఎస్సై మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట గ్రామానికి చెందిన నిరుడి యాదగిరి(50) అబ్దుల్లాపూర్ మెట్టు లోని జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో నివసిస్తూ పెయింటర్ గా జీవనం కొనసాగి స్తున్నాడు.ఈ క్రమంలో గురువారం ఉదయం 11 గంటల సమయంలో తన కాలనీ నుండి స్కూటీపై కల్వరి చర్చి గండి చెరువు వైపు వెళుతుండగా విజయవాడ జాతీయ రహదారి రోడ్డులో రమాదేవి యూ టర్న్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో హైదరాబాదు నుం డి విజయవాడ వైపు వెళ్తున్న ఎర్టిగా కారు డ్రైవర్ తన కారును వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ స్కూటీ పైకి దూసుకు వెళ్ళాడు.దీంతో అతను రోడ్డుపై పడిపోగా ఆ కారు నిరుడి యాదగిరి పైనుండి వెళ్లిపోవడంతో తీవ్ర గాయాల పాలైన అతను ఘటన స్థలంలోనే మృతి చెందడం జరిగింది.యాదగిరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి నిరుడి విజయేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై మాధవరావు తెలిపారు.

# 28న రతన్ టాటా 88వ జయంతి సందర్భంగా పలువురికి అవార్డులు-25

హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) : ప్రముఖ భారత పారిశ్రామికవేత్త పద్మభూషణ్ పద్మ విభీషణ్ అవార్డు గ్రహీత రతన్ టాటా 88వ జయంతిని పుంస్కరించుకొని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు టీసీసీ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రతన్ టాటా ఎక్సలెంట్ అవార్డ్స్-2025కు వాణిజ్య శాఖ రంగంలో సేవలందిస్తున్న ఓయూ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొ.ఏ. ప్యాట్రిక, సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొ.ఆర్.ప్రశాంత్ కుమార్, మౌలానా ఆజాద్ జాతీయ యూనివర్సిటీ గచ్చిబౌలి బిజినెస్ మేనేజ్మెంట్ అధిపతి ప్రొ.మహమ్మద్ అబ్దుల్ అజీమ్, కస్తూర్బా గాంధీ మహిళ పీజీ, డిగ్రీ కళాశాల ఎంబీఏ డైరెక్టర్ ప్రొ.నీల గొల్లపూడి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు మర్రి ప్రభాకర్ ముదిరాజ్, ప్రకాష్ కొనికాలకు ఎంపిక చేసినట్టు తెలి పారు. రతన్ టాటా సేవారత్న-2025కు రాజయోగి బ్రహ్మకువ వారి మలక్పేట్ శాఖ అధినేత సిస్టర్ డా.బి.కె ఉమారాణి, సామాజికవేత్త మఠం శశిధర్, విద్యావేత్త సాంబ లలిత, కదిరి మంగళం సావిత్రి, డి.కోమల కృష్ణారెడ్డి, పద్మ కలవూరి, మహమ్మదీ ఫాతిమా, జ్యోతి, మేకల చంద్రశేఖర రావు, కోరిక అన్నపూర్ణ లను ఎంక చేసినట్లు తెలిపారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణ రెడ్డి, తెలంగాణ వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు, తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డా.రాధా రాణి, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ఐఐటి బాసర వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఏ.గోవర్ధన్, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.యు.ఉమేష్ కుమార్, జాతీయ పర్యావర ణవేత్త లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు తెలిపారు.



## గొర్రెలు మేకల పెంపకందారులకు కొండంత అండగా

# తెలంగాణ ప్రభుత్వం

**- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**-కేశవరంలో నట్టల నివారణ మందులు పంపిణీ**



**శామీర్ పేట్, డిసెంబర్ 25,(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల నట్టల నివారణ మందులను గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు.గురువారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేశవరంలో గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘము (జిఎంపీఎస్ ) మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమానికి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కాల దేవి కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ లు విచ్చేసి మందులను వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...రైతులు డబ్బులకు మందులు కొనుక్కొచ్చి నష్టపోవద్దని ప్రభుత్వం అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా, ముందే పశు వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెలు, మేకలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను వేయాలని,ఎంసి పల్లి, కేశవరంలో 6750 గొర్రెల, మేకలకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి మంద శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్, విశ్వకర్మ సంఘం ప్రెసిడెంట్ బాలకృష్ణ, జగన్ గూడా మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి జగన్నాథం, వెటర్నరీ డాక్టర్ వాసుదేవ రెడ్డి, ఎల్ ఎస్ ఏ బాలయ్య, ఆనంద రెడ్డి, గొర్రెల కాపరులు మహేష్, యాదయ్య, చంద్రయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం "మున్నూరు కాపు సంఘం" నూతన సంవత్సవ కాలమానిని ఆవిష్కరించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)** 129 – సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు కుత్బుల్లాపూర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర కాలమాని ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 2026 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నా రాజకీయ జీవితంలో నా వెంట ఉండే మూడు సార్లు గెలిపించడంతో పాటు 2023 ఎన్నికల్లో భారీ మెజారిటీతో నేను గెలవడంతో కీలక పాత్ర పోషించిన మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, అభ్యున్నతికి కట్టుబడి ఉన్నానని, రానున్న రోజుల్లో సంఘం భవన నిర్మాణానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, కాచిగూడ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు – మణికొండ వెంకటేశ్వరరావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బూరుగుబావి హనుమంతరావు, జిల్లా యూత్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బూరుగు లక్ష్మీనారాయణ, సలహాదారులు సగ్గిడి కృష్ణ, షామీర్పేట్ నర్సింగరావు, లింగమూర్తి, ఉపాధ్యక్షులు సాయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, కోశాధికారి జంగిటి రవి, మున్నూరు కాపు సంఘం సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# 126 డివిజన్ జగదిరిగుట్టలో అటల్ వాజ్‌పేయి జయంతి సుపరిపాలన దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)**126 డివిజన్ జగదిరిగుట్ట అధ్యక్షులు కల్లూరి పున్నారెడ్డి ఆధ్వర్యంలో భారత పూర్వ ప్రధాని వాజ్పేయి శతదినోత్సవ జయంతి ఉత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ జిల్లా స్పోకెన్ పర్సన్ సురేష్ రెడ్డి , బీజేవైఎం ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ , శిరసాని మహేందర్, మహేష్ యాదవ్, జగదిరిగుట్ట సీనియర్ నాయకులు గోపాల్, హనుమత్ చారి, సిద్ధిరాంరెడ్డి పరుశురాం రమేష్ యాదవ్ రాజేందర్ రెడ్డి మురళి గౌడ్ రవి ముప్పిడి, రాకేష్, ముఖేష్, కొమురయ్య భారతరత్న, దేశం గర్వించదగ్గ నాయకుడు మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా.. ఆ మహనీయుడికి ఘనంగా నివాళులుఅర్పిస్తూ వారు చూపిన బాటలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం.. దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమం, దేశ భద్రత, సాంకేతిక ప్రగతి తదితర అంశాల్లో రాజీ పడకుండా.. కనబరుస్తున్న సంస్కరణల దూకుడును వివరిస్తూ... 'అటల్ బాటలో మనం నడవాలని స్ఫూర్తిని ఇవ్వాలని వ్యక్తులు పిలుపునిచ్చారు ముఖ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక వాసులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

**- అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలలో ఏనుగుల తిరుపతి**





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని, భారత రత్న అవార్డు గ్రహీత, ఉత్తమ పార్లమెంటేరియన్, జన సంఘ్ వ్యవస్థాపకులు అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి , హన్మత్‌పేట్ డివిజన్ పరిధిలోని గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద అటల్ జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అటల్ జయంతిని ఘనంగా నిర్వహిస్తూ స్థానిక ప్రజలకు పళ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, డివిజన్ అధ్యక్షులు రాజముతుల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, రవికుమార్ గౌడ్, ధమోదర్ వర్మ, నల్లోళ్ల శేఖర్, లక్ష్మణ్ చారి, జగదీష్, వేణుగోపాల్ రెడ్డి, రఘు, అమర్ గౌడ్, సాయి గౌడ్, హర్జీత్ సింగ్, అరుణ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

**- తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్**

**తలకొండపల్లి డిసెంబరు25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అన్నారు. తలకొండపల్లిలో 32 గ్రామపంచాయతీలో భాగంగా తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ గురువారం మాదాయ పల్లి,వెల్జాల్,వెంకటాపూర్ తండా,చీపునుంతల తండా చుక్కాపూర్ తండా,జూలపల్లి,అంతారం ,జంగారెడ్డిపల్లి,మెదక్ పల్లి,రాంపూర్,తలకొండపల్లి హర్యానాయక్ తాండ సర్పంచులు,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ మాట్లాడుతూ...గ్రామాలలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పే విధంగా పనిచేయాలని సూచించారు. గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశలో నిరంతరం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు మద్దూరు సత్యం,దేవుని పడకల్ వార్డు సభ్యులు అంబటి లక్ష్మయ్య,రావిచెడ్ స్వామి గౌడ్,పులిజాల యాదయ్య గౌడ్,కమ్మికర్ శ్రీను,పులిజాల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# నేటి యువత అటల్ బిహారి వాజ్‌పేయ్ ని ఆదర్శంగా తీసుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)** భారతరత్న,భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగానీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాల్లో అజరామరుడిగా నిలిచిన మహానేత అటల్ బిహారీ వాజ్పేయి దేశ సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంస్కరణలకు నాంది పలికిన గొప్ప దూరదృష్టి గల నాయకుడని అన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరినీ కలుపుకుని వెళ్లిన నాయకత్వం ఆయనకే చెల్లుతుందన్నారు. దేశ భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, సువర్ణ చతుర్భుజ రహదారి ప్రాజెక్ట్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో గౌరవ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. యువత అటల్ బిహారీ వాజ్పేయి జీవితం, ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అటల్ చూపిన మార్గంలో నడుస్తూ భారతీయ జనతా పార్టీ ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉగాది ఎల్లప్ప, సెన్సార్ బోర్డ్ సభ్యులు అప్పారావు గారు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఎర్రవెల్లి సత్యనారాయణ గోవింద చారి, వస్పరి వెంకటేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత గారు, పార్వతి గారు సుజాత గారు, యు శక్తి సింగ్,మర్రి మధుసూదన్ రెడ్డి జంగారెడ్డి,వెంకట్రెడ్డి, తోట వెంకటనారాయణ, ఓంకార్, ప్రవీణ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

## క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మాజీ కౌన్సిలర్ మక్కాలా నర్సింగ్ రావు

**బోయిన్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, హాస్మత్‌పేట్ మానసరోవర్ హైట్స్‌లో మిస్పా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులు, సోదరమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, హనుమాన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోచయ్య, రవి, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# బాలుడి అదృశ్యం



**కేశంపేట డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రావానికి చెందిన చాకలి అనిల్ కుమార్ వయసు 24 వృత్తి వ్యవసాయం 23 తారీకు నాడు ఉదయం 6 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడని తెలిపారు తండ్రి యాదయ్య అనిల్ కుమార్ సెల్ ఫోన్ కు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన గురై చుట్టుపక్కల బంధువులకు అతనికి తెలిసిన సంబంధీకులని అడిగి తెలుసుకున్న ఫలితం దొరకలేదు తన కుమారుడు వంకాయ రంగు అంగి నల్ల ప్యాంటు ధరించినట్టుగా తెలిపారు ఇట్టి విషయపై పోలీసులకు తండ్రి యాదయ్య ఫిర్యాదు చేశాడు పోలీసులు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరహరి తెలిపారు

# డిసెంబర్ 28న బీసీ జన భోజనాలకు రండి తరలి రండి

**“బీసీ ఇంటలెక్చువల్ ఫోరం” చైర్మన్ టి, చిరంజీవులు “రిటైర్డ్ ఐఏఎస్**




**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** ఈనెల డిసెంబర్ 28వ తేదీన హైదరాబాద్ వనస్థలిపురంలోని అనన్య ఎకో రిసార్ట్స్ టూరిజం పార్కులో బీసీ జన భోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు తెలిపారు రాష్ట్రంలో ఉన్న 130 బీసీ కులాల మధ్య సమన్వయం సాధించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ బంధువులను ఆహ్వానించామని, అలాగే బీసీ నాయకులు మరియు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించామని తెలిపారు. బీసీల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు పెద్ద ఎత్తున బీసీ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రఘురాం నేత ,చామకూర రాజు, కె.వి గౌడ్ పాల్గొన్నారు

## బంగ్లాదేశ్ జిహాదుల దిష్టిబొమ్మ దహనం

**-మహేశ్వరంలో వీహెచ్పీ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన**

**- వీహెచ్పీ విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్**



**మహేశ్వరం, డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింస, హత్యలు, అవమానాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ వీహెచ్పీ (విశ్వ హిందూ పరిషత్), బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి పైచోరస్ వరకు ర్యాలీగా సాగిన కార్యకర్తలు, బంగ్లాదేశ్‌లో జిహాదులు హిందువులపై చేస్తున్న దౌర్జన్యాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం బంగ్లాదేశ్ జిహాదుల దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలు, ఆలయాల విధ్వంసం తక్షణమే ఆగాలని డిమాండ్ చేశారు. హిందువుల రక్షణ కోసం అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవాలని, భారత ప్రభుత్వం ఈ అంశంపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ, బజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ

## ముఖ్య అతిథులుగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని 'అటల్ స్మృతి వర్ష్' సందర్భంగా, ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. దేశానికి అటల్ జీ అందించిన అపూర్వ సేవలు, ఆయన దూరదృష్టిగల నాయకత్వం, సుస్థిర పరిపాలనతో పాటు ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయన నెలకొల్పిన చిరస్థాయి వారసత్వం తరతరాలుగా దేశ ప్రజలకు స్ఫూర్తిగా తీసుకోవాలి ఈ కార్యక్రమానికి త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తదితర నాయకులు పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిజీ జయంతిని పురస్కరించుకొని, అటల్ స్మృతి వర్ష్ సందర్భంగా ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన విగ్రహదాతలకు, కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని 'గుడ్ గవర్నెన్స్ డే'గా జరుపుకుంటున్నాం. సుపరిపాలనకు అటల్ జీవితం నిలువెత్తు నిదర్శనం అని అన్నారు 1980లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించినప్పుడు, పార్టీకి తొలి జాతీయ అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువమోర్చా అధ్యక్షుడిగా ఇంద్రసేనా రెడ్డి సేవలందించారు.
ఆ రోజుల్లో నేను కూడా యువమోర్చాలో కార్యదర్శిగా పనిచేశాను. అటల్ బిహారీ వాజ్‌పేయి గారితో కలిసి పనిచేసే అవకాశం దక్కడం ఒక అదృష్టం. అలాగే, నేడు ఆయనను స్మరించుకోవడం మరో అదృష్టంగా భావిస్తున్నాను. విలువలతో కూడిన రాజకీయాలకు అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతీక. రాజకీయాల్లో విమర్శలు ఎంత కఠినంగా చేసినా, వ్యక్తిగతంగా ఎవరినీ అవమానించని గొప్ప సంస్కృతి ఆయనలో కనిపించేది. పార్లమెంటులో అప్పటి ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విమర్శించినప్పటికీ, వాజ్ పేయి వాగ్ధాటికి ముగ్ధులైన నాటి ప్రధాని నెహ్రూ ఓ కార్యక్రమంలో కలిసినప్పుడు అభినందించారు అని అన్నారు కానీ నేడు తెలంగాణ రాజకీయాల్లో ఆ సంస్కృతి కనిపించడం లేదు. దురదృష్టవశాత్తు నేటి రాజకీయాల్లో ఆ విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. రాజకీయ విమర్శల పేరుతో కొందరు నాయకులు బూతులు, దిగజారుడు భాషను ఉపయోగిస్తూ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తుండటం బాధాకరం. ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంటులో కేవలం ఒక్క ఓటుతో ప్రభుత్వం కోల్పోతానని తెలిసినా, ఇతర పార్టీల ఎంపీలు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నైతిక విలువలకు కట్టుబడి అధికారాన్ని వదులుకున్న మహానాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని అన్నారు స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం చేసి, అన్ని రాష్ట్రాలను ఒకటిగా అనుసంధానం చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు అటల్ అని అన్నారు మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు, పేద ప్రజలకు లక్షల సంఖ్యలో ఇళ్లు నిర్మించి సామాజిక న్యాయానికి బలమైన పునాది వేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ఆలోచనలు, ఆయన చూపిన పాలనా మార్గమే నేడు ప్రధాని నరేంద్ర మోదీ గారి పాలనలో కొనసాగుతోంది. జాతీయ రహదారులు, మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ అటల్ జీ స్ఫూర్తి స్పష్టంగా కనిపిస్తుంది. పార్లమెంటరీ చర్చలను అటల్ బిహారీ వాజ్‌పేయి గారు ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు. నేటి యువత అటల్ జీని ఆదర్శంగా తీసుకోవాలి. భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి గారు దేశానికి చేసిన అపూర్వ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి అని ఈ సందర్భంగా అన్నారు అలాంటి మహోన్నత నాయకుడి విగ్రహాన్ని ఎల్‌బీ నగర్‌లో ఆవిష్కరించుకోవడం మనందరికీ గర్వకారణం. అని అన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాసరెడ్డి జిల్లా ఇన్చార్జ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి కార్పొరేటర్ లు కొప్పుల నరసింహారెడ్డి మొద్దు లచ్చిరెడ్డి కళ్లెం నవజీవన్ రెడ్డి నాయి కోటి పవన్ సురేందర్ యాదవ్ ప్రేమేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర ఘనంగా నిర్వహణ

## భజనలు, సంకీర్తనలతో రథయాత్రలో పాల్గొన్న భక్తులు





**బోయిన్ పల్లి, డిసెంబర్ 25. (ప్రజా జ్యోతి):** మేడ్చల్ ఎల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని సత్యసాయి ఎన్క్లేవ్, బోయిన్ పల్లి ప్రాంతంలో గురువారం శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ రథయాత్ర ద్వారా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రేమ, సేవ, త్యాగం, మానవత్వం వంటి మానవ విలువలను చాటిచెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, సంకీర్తనలతో రథయాత్రను ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగించారు. రథయాత్ర సందర్భంగా నిర్వాహకులు సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో శాంతి, సౌహార్దం, సద్భావనలు పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేశారు. స్థానికులు భక్తిభావంతో రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా శ్రీ సత్యసాయి బాబా బోధనలు మరింతగా ప్రజల్లోకి చేరాయని, యువత సేవా మార్గంలో ముందుకు రావాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు ఆకాంక్షించారు.

# బీసీ జన భోజనాలకు ముఖ్య అతిథులుగా అంబర్పేట్ శంకరన్నకు ఆహ్వానం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఈనెల డిసెంబర్ 28వ తేదీన హైదరాబాద్ వనస్థలిపురంలోని అనన్య ఎకో రిసార్ట్స్ టూరిజం పార్కులో బీసీ జన భోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంబర్పేట్ శంకరన్నను ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 130 బీసీ కులాల మధ్య సమన్వయం సాధించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ బంధువులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, అలాగే బీసీ నాయకులు మరియు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించామని తెలిపారు. బీసీల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు
పెద్ద ఎత్తున బీసీ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** క్రిస్టమస్ పండుగ సందర్భంగా మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ కి వారి కుటుంబ సభ్యులకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాధవ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమల గోపాల్ ముదిరాజ్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

# ఘనంగా వానరాసి వెంకటేష్ జన్మదిన వేడుకలు

## - ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్.



**తలకొండపల్లి డిసెంబరు25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు వెల్జాల్ నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ తనయుడు వానారాసి వెంకటేష్ జన్మదిన వేడుకలు వెల్జాల్ గ్రామ పరిధిలోని రామాసిపల్లి వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వానారాసి వెంకటేష్ జన్మదినం పురస్కరించుకొని ఆయనను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి పేదరికం అనుభవించి ఆర్థిక పరిపుష్టి సాదిస్తూ... సేవ భావాన్ని పెంపుదించుకున్న వెంకటేష్‌ను నాయకులు అభినందించారు. ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన వానారాసి రాములమ్మను వెల్జాల్ గ్రామ సర్పంచిగా ఎన్నుకున్న గ్రామస్థులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. తన పుట్టిన రోజుకు విచ్చేసిన నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెల్జాల్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా గ్రామ నాయకుల ప్రోత్సాహంతో ముందుకు వెల్తాననీ వెంకటేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జూలపల్లి మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి,ముజుభార్ రెహమాన్,ఈనాడు విలేఖరి సిఎచ్ విష్ణు వర్ధన్ యాదవ్,తాజా సర్పంచ్‌లు కటికెల శేఖర్ యాదవ్,వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,తాజా మరియు మాజీ సర్పంచులు,బిఆర్ఎస్ నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.



# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న జంపన ప్రతాప్

## జంపన ప్రతాప్‌ను శాలువాతో సత్కరిస్తున్న గురుస్వాములు





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు న్యూ బోయిన్‌పల్లి అయ్యప్ప సొసైటీ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయం, అలాగే మూడవ వార్డు మడఫోర్ట్ తిరుతుల కాంతమ్మ ఆలయంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాలలో ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డ్స్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి పూజ, నివేదన, పంచామృతాభిషేకం, భజన కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం గురుస్వాములు జంపన ప్రతాప్‌ను శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, కన్నె, కత్తి, గద, గంట, బాణ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# అంబేద్కర్ సమాధిని సందర్శించిన జర్నలిస్ట్ కుటుంబం



**తలకొండపల్లి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాధిని గురువారం తలకొండపల్లి వార్తా విలేఖరి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ కుటుంబ సభ్యులు సందర్శించారు. మహారాష్ట్రలని ముంబై పట్టణంలో దాదర్ రోడ్డులో గల చైత్య భూమిని (అంబేద్కర్ సమాధి) స్థలాన్ని కుటుంబ సభ్యులు,గ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమాధి చేసిన స్థలం వద్ద బౌద్ధమత సాంప్రదాయ ప్రకారం ప్రార్థన నిర్వహించి పూలమాలతో అంబేద్కర్ సమాధికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దరువుల శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ నిర్వహించిన ఉద్యమాలు,ప్రజలతో నిర్వహించిన అనేక పోరాటాలకు సంబంధించిన ప్రదర్శనశాలను తిలకించారు. అంబేద్కర్ చూపిన దారిలో దళిత బహుజనులు నడుచుకోవాలని,రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం కొనసాగించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# సమాధి స్థలాల అభివృద్ధికి ఎంపీ ఎల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తాం: ఎంపీ ఈటల రాజేందర్

## - జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ సమాధి స్థలం అభివృద్ధిపై కమిటీ సభ్యులతో చర్చిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్





**బోయిన్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన ఎంపీ ఈటల రాజేందర్ సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవ రెడ్డితో కలిసి చిన్నతోకట్ట వద్ద ఉన్న జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ సమాధి స్థలం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హిందూ సమాధి స్థలాల అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో చిన్నతోకట్టలోని జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ సమాధి స్థలం, అలాగే ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి అంశాలపై వివరంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ రెండు హిందూ సమాధి స్థలాల అభివృద్ధికి ఎంపీఎల్యాడ్స్ నిధులను మంజూరు చేస్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ రెండు సమాధి స్థలాలు సికింద్రాబాద్ కాంటోన్మెంట్ నియోజకవర్గంలోని సగభాగానికి, న్యూ బోయిన్‌పల్లి సహా పరిసర జిహెచ్‌ఎంసీ ప్రాంతాలకు సేవలందిస్తున్నాయని తెలిపారు. ఈ నిధుల మంజూరుతో సమాధి స్థలాలలో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడి కాంటోన్మెంట్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

# దుర్గం చెరువులో పిలదేలియా ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.



**మోమిన్ పేట్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మోహన్ పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో ఫిలదేలియ ప్రార్థన మందిరంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ కాపరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఏసుక్రీస్తు జన్మదిన నిపురస్కరించుకొని ప్రత్యేక వాక్య బోధనలు ప్రార్థనలు నిర్వహించారు ఆయన త్యాగం భక్తులకు వివరించారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అలవర్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# తాండూరు రూరల్ సిఐని కలిసిన చెన్గెస్ పూర్ సర్పంచ్





**తాండూరు డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :-** ఈనెల 11న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన తాండూరు మండలం చెన్గేష్ పూర్ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్, స్థానిక నాయకులు భీంరెడ్డి, లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్సై వినోద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్,ఉప సర్పంచ్ కు శుభాకాంక్షలు చెప్పారు. తదుపరి సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ సీఐ, ఎస్సై లను శాలువాతో సన్మానించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజా ప్రతినిధులుగా పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామంలో యువతను సరైన మార్గంలో నడిపించడం కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని సిఐ సూచించారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**యలాల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి** యాలాల దేవనూర్ లక్ష్మీనారాయణపూర్ చర్చిలో యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగను దేశవ్యాప్తంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాలలో అన్నిచోట్లా క్రిస్మస్ సందడి నెలకొంది. చర్చిలన్నీ రంగురంగుల లైట్లు, నక్షత్రాలు,పూల అలంకరణలతో సుందరంగా ముస్తాబయ్యాయి. అర్ధరాత్రి మిడ్‌నైట్ మాస్ ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని యేసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేరోల్స్‌తో చర్చిలు మార్మోగాయి. యేసు బోధించిన ప్రేమ,శాంతి,క్షమాగుణాల సందేశాన్ని పూజారులు తమ సందేశాల్లో వివరించారు. ఇళ్లలో క్రిస్మస్ ట్రీలు అలంకరించి,కేక్‌లు కట్ చేసి, కుటుంబ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు పిల్లలు సాంటా క్లాజ్ వేషధారణలో సందడి చేయగా, బహుమతుల పంపిణీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలు సేవా సంస్థలు పేదలకు భోజనాలు, దుస్తులు పంపిణీ చేయడం ప్రశంసనీయంగా మారింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలు పరస్పర ప్రేమ, సోదరభావం, ఐక్యతను చాటుతూ వేడుకలను శాంతియుతంగా జరుపుకున్నారు. మొత్తం మీద క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ లు మెట్లి.ఆశన్న, మంత్రి.వెంకటయ్య,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మెట్లి.సూర్యప్రకాష్,,యువ నాయకులు కిరణ్ కుమార్, మెట్లి.కృష్ణ,రామచందర్,నరేష్,కృష్ణ,శ్రీనివాస్,నరేందర్, నర్సిములు,అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన

### - జిల్లా ఎస్పీ స్నేహామేప్రా



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, ముఖ్యంగా క్రైస్తవ సోదరీసోదరులకు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, శాంతి సందేశమే క్రిస్మస్ అని పేర్కొన్నారు. పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ, చర్చిల వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆమె ఆకాంక్షించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### - సీయోను కొండపై క్రిస్మస్ వేడుకలు



**మోమిన్ పేట్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**
మండలం లో గల ఎన్కేపల్లి గ్రామంలో సీయోను కొండపై క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీయోను కొండపై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు , దైవ సేవకులు మాట్లాడుతూ .. యేసు అంటే శాంతి యేసు క్రీస్తు మార్గములో నడవాలి అని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభువు ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని శాంతి, ప్రేమ అని ఇతరులకు ప్రేమ పంచాలి




అని అన్నారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు సోదరీమణులు నాయకులు తదితరులు పాల్గొన్నారుఎస్ఐ రాఘవేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రుద్రారం సర్పంచ్. ఉప సర్పంచ్. ధారూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)మండల పరిధిలోని రుద్రారం గ్రామ సర్పంచ్ గొల్ల ఊలేందర్. గ్రామ ఉపసర్పంచ్ కంది ప్రవీణ్ కుమార్. ధారూర్ ఎస్ఐ రాఘవేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలి

### - డా. మెతుకు ఆనంద్






**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** క్రిస్మస్ పండుగ సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని పలు చర్చిలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఆయనతో పాటు టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సాటి మనిషి పట్ల ప్రేమ, దయ, మానవీయ విలువలతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఐ రాఘవేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రుద్రారం సర్పంచ్.ఉప సర్పంచ్.




**ధారూర్ డిసెంబర్ 25( ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని రుద్రారం గ్రామ సర్పంచ్ గొల్ల ఊలేందర్.గ్రామ ఉపసర్పంచ్ కంది ప్రవీణ్ కుమార్.ధారూర్ ఎస్ఐ రాఘ వేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.



**మోమిన్ పేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో క్రిస్టమస్ వేడుకలను గురువారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోమిన్ పేటలోని సాలెం చర్చిలో ము ఖ్య అతిథిగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ స్టేట్ యూనియన్ సర్వే ల్యాండ్ స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షడ్రక్ సుధాకర్ పాల్గొని క్రిస్టమస్ వేడుకలను జరుపుకున్నారు. సంఘ కాపరులైన శైలేస్, విజయ్ కుమార్, పద్మారావుతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సవావేశంలో ఆయన మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమా, శాంతి, ఐక్యత భావాలను బలపరుస్తాయన్నారు. ఏసుక్రీస్తు జన్మించిన శుభ సందంర్భంగా అందరికీ శాంతి సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. పలు చర్చల్లో క్రిస్మస్ ఉత్సాహాలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకున్నారు ఈ కా ర్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.